క్లుప్తంగా

వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు

హసన్‌పర్తి: వేసవి సెలవుల్లో ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక క్లాసులు, సమ్మర్ క్యాంప్‌లు నిర్వహిస్తే చర్యలు తప్పవని మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణ రాజు హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించి తరగతులు నిర్వహిస్తే గుర్తింపు రద్దు చేస్తామని అన్నారు.

కుమారస్వామికి డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగం పరిశోధకుడు కె.కుమారస్వామికి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. తొలితరం తెలంగాణ కథలు, గ్రామీణ జీవన సంస్కృతి అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి కుమారస్వామికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ నర్సింహాచారి తెలిపారు. రిటైర్డ్ ప్రొఫెసర్ యాదగిరి పర్యవేక్షణలో కుమారస్వామి తన పీహెచ్‌డీ పూర్తిచేశారు. కుమారస్వామి ప్రస్తుతం హనుమకొండలోని ప్రభుత్వ పింగిళి డిగ్రీ, పీజీ కళాశాలలో అతిథి అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు.

వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన అధికారులు

కాజీపేట: 63వ డివిజన్ అంబేడ్కర్ నగర్‌లో ఇటీవల వివాదాస్పదంగా మారిన స్థలాన్ని రెవెన్యూ అధికారులతో పాటు మండల సర్వేయర్లు శుక్రవారం సందర్శించి ప్రాథమికంగా సర్వే చేశారు. మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగంతో పాటు బీజేపీ నాయకుల ఫిర్యాదు మేరకు అధికారులు పరిశీలించారు. స్థల వివాదంపై ప్రత్యేక నివేదికను తయారు చేసి మండల, జిల్లా అధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. ఆర్ఐ దశరథరామిరెడ్డి, మండల సర్వేయర్ సదయ్య పాల్గొన్నారు.

ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాలి



ఖిలా వరంగల్: జాతీయ సమగ్రత, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ ఎన్నికల్లో యువత కీలక పాత్ర పోషించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వలీఉల్లాఖాద్రీ సూచించారు. వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తుమ్మెర భవనంలో ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై జెండా ఆవిష్కరించి మాట్లాడారు. నేటి యువత జాతీయ సమగ్రత కోసం పాటుపడాలని, మతతత్వ విద్వేషాలను రూపుమాపాలని, విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం పోరాడాలని సూచించారు. ఆ దిశగా ఏఐవైఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తూ అగ్రభాగన నిలుస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ప్రతినిధులు సుధీర్, జగదీష్, సాయి, సుమన్, ప్రశాంత్, శేషాద్రి, అనిల్, మనోజ్ పాల్గొన్నారు.

వాహనాలకు నంబర్ ప్లేటు తప్పనిసరి

కాజీపేట: ప్రతీ ద్విచక్ర వాహనానికి ముందు, వెనుక నంబర్ ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలని ట్రాఫిక్ సీఐ నాగబాబు హెచ్చరించారు. సీపీ అంబర్ కిశోర్‌ఝా ఆదేశం మేరకు వాహనాల నంబర్ ప్లేట్లపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తున్నట్లు చెప్పారు. నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న పలు వాహనాలను కాజీపేట చౌరస్తాలో శుక్రవారం అదుపులోకి తీసుకుని వాటి వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ – చలాన్ ద్వారా జరిమానా విధించడంతో పాటు అన్ని వాహనాలకు క్షేత్ర స్థాయిలోనే నంబర్ ప్లేట్లు పెట్టించారు.

అతుల్‌కుమార్ మృతి ఉద్యమాలకు తీరని లోటు

దేశాయిపేట: ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్‌కుమార్ అంజన్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తెలిపారు. అనారోగ్య సమస్యలతో ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోలో అంజన్ శుక్రవారం మృతి చెందడంపై భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ ప్రగాఢ సంతాపం ప్రకటించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

మార్కెట్ ఉద్యోగులకు వేతనాలు, పింఛన్లు అందించాలి

వరంగల్: తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్లలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగుల వేతనాలు, పెన్షనర్ల ఫించన్లను వెంటనే అందించాలని వరంగల్ జిల్లా మార్కెట్ కమిటీ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగపురి సారయ్య, సహాధ్యక్షుడు తీగల కృష్ణస్వామి, ప్రధాన కార్యదర్శి జారతి సత్యనాథ్ ఒక ప్రకటనలో సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి మార్కెట్ కమిటీ ఉద్యోగులు, పెన్షనర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

కోళ్ల వ్యర్థాలు @ రూ.కోట్లు

- గుట్టుగా సాగుతున్న వ్యాపారం
- అధికారులు దృష్టి సారిస్తే బల్దియాకు ఆదాయం



పోగైన కోళ్ల వ్యర్థాలు



వాహనంలో తరలుతున్న కోళ్ల వ్యర్థాలు

కాజీపేట: నగరంలోని ట్రైసిటీలో కోడి వ్యర్థాలు ప్రతిఏటా వ్యాపారులకు రూ.కోట్లలో ఆదాయాన్ని సమకూరుస్తోంది. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం, పట్టింపులేనితనం వల్ల సంస్థకు రావాల్సిన ఆదాయం వ్యాపారులకు కాసులు కురిపిస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కోళ్ల వ్యర్థాలను ప్రత్యేక వాహనాల్లో ఆంధ్ర ప్రాంతానికి తరలించి చేపల చెరువుల్లో వేయడంతో పాటు ఆయిల్ తీయడం వంటి చర్యలకు వ్యాపారులు పాల్పడుతున్నారు. కోళ్ల వ్యర్థాలకు డిమాండ్ భారీగా ఉండడంతో కొందరు దీన్ని వ్యాపారంగా మార్చుకుని నాలుగు కాసులు వెనుకేసుకుంటున్నారు.

పెరిగిన డిమాండ్

నగరంలోని 66 డివిజన్లలో ఉన్న సుమారు 400కు పైగా చికెన్ దుకాణాల నుంచి వ్యాపారులు కోడి వ్యర్థాలను కొనుగోలు చేసి అక్రమంగా రవాణా చేస్తున్నారు. మహానగరంగా పిలువబడే వరంగల్‌లో 12లక్షల మందికి పైగా మంది నివాసం ఉంటారని అంచనా. నిత్యం దాదాపు 20 టన్నుల కోళ్లు కోసి విక్రయిస్తుంటారు. ఈ సంఖ్య ఆదివారం, పండుగ దినాల్లో రెండింతలు ఉంటుంది. దుకాణాల్లో మాంసం విక్రయించిన అనంతరం మిగిలిన చర్మం, పేగులు, కాళ్లు, తల కాయలతో పాటు ఇతర వ్యర్థాలను కొంతమంది మధ్యాహ్నం, రాత్రి వేళల్లో గుట్టుగా డీసీఎం వాహనాల్లో నిర్దేశిత ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

రహదారులపై కంపు వాసన

వ్యర్థాలను నగర శివారుకు తరలించే సమయంలో వాహనాల నుంచి వెలువడే కంపు వాసనను ప్రజలు తట్టుకోలేకపోతున్నారు. వాహనాల్లో ఏమి రవాణా చేస్తున్నారో అర్థంగాక బాటసారులు ముక్కులు మూసుకుంటారు. రహస్య ప్రాంతంలోకి తరలించిన వ్యర్థాలను గ్రేడింగ్ చేసి చేపల పెంపకందారులకు విక్రయిస్తుంటారు. చెరువుల్లో పెంచే చేపలకు వ్యర్థాలను ఆహారంగా వినియోగిస్తుండటం గమనార్హం. కిలో కోడికి 300 గ్రాముల వరకు వ్యర్థాలు వస్తాయి. ప్రతిరోజు 20 టన్నుల కోళ్లకు దాదాపు 6 టన్నుల వ్యర్థాలు వస్తున్నాయి. ఈ వ్యాపారం లాభసాటిగా మారడంతో వ్యాపారులు పోటీపడి దుకాణందారులకు ఏడాదికి రూ.25వేల నుంచి లక్ష దాకా అడ్వాన్స్‌గా అప్పగించి వ్యర్థాలను తరలించి డబ్బులు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దందాపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించి కోళ్ల వ్యర్థాలతో ఎరువులను తయారు చేసి విక్రయిస్తే బాగుంటుందని పర్యావరణ వేత్తలు అంటున్నారు.

ఓటుహక్కు ఓ వజ్రాయుధం



కాశిబుగ్గ: ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న అసోసియేషన్ సభ్యులు

కాశిబుగ్గ: ఓటుహక్కు ఓ వజ్రాయుధమని, అర్హులందరూ తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కోస్‌రెడ్డి మల్లారెడ్డి సూచించారు. ఓటు హక్కు ప్రాధాన్యంపై ఓసిటీ స్టేడియంలో అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటుహక్కును సక్రమంగా వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని వివరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల సదానందం, సంజీవరావు, వెంకటమల్లు, నరసింహరాములు, రాజమౌళి, రాజేంద్రప్రసాద్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఖిలా వరంగల్: మాట్లాడుతున్న పరశురాములు

ఖిలా వరంగల్: ఓటు హక్కును అర్హులందరూ వినియోగించుకోవాలని అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు మండల పరశురాములు అన్నారు. మే 1నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఓటు హక్కుపై అవగాహన చైతన్య కార్యక్రమంలో భాగంగా వరంగల్ దూపకుంట రోడ్డులోని ఎంఎంనగర్‌లో మహాత్మాగాంధీ టెంపుల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓటు వినియోగంపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు వేసి మంచి నాయకుడిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజగోవిందు, ప్రేమ్‌కుమార్, నరేష్, రమేష్, మహిళలు పాల్గొన్నారు.

11న 'భద్రకాళి'కి కుంకుమ పూజ



సమావేశంలో మాట్లాడుతున్న నరేందర్

ఖిలా వరంగల్: ఈనెల 11న భద్రకాళి దేవస్థానంలో గ్రేటర్ వరంగల్ పెరక కుల సంఘం ఆధ్వర్యంలో భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజ, అభిషేకాలు, నిత్యాహ్నికం, మకర వాహన సేవ, ఎదుర్కోళ్ల ఉత్సవాలను నిర్వహించనున్నట్లు సంఘ గౌరవ అధ్యక్షుడు దిడ్డి నరేందర్, కేయూ ప్రొఫెసర్ సంఘ అధ్యక్షుడు వడ్డే రవీందర్ తెలిపారు. ఈనెల 9నుంచి 20వ తేదీ వరకు జరగనున్న భద్రకాళి, భద్రేశ్వరుల కల్యాణ బ్రహ్మోత్సవంలో భాగంగా వరంగల్ రైల్వేగేట్ పెరకవాడలోని ప్రతాపరుద్ర కల్యాణ మండపంలో శుక్రవారం పెరక కుల సంఘం ప్రతినిధుల సమావేశం జరిగింది. పెరక కుల బంధువుల భారీ సంఖ్యలో తరలివచ్చి కుంకుమ పూజలో పాల్గొనాలని వారు కోరారు. సమావేశంలో రాధాకృష్ణ, సంగని మల్లేశ్వర్, ఎంబాడి రవీందర్, శేఖర్, సుంచు కట్టమల్లు, చింతం యాదగిరి, అచ్చ వినోద్ కుమార్, రమేష్, రవి, రాజేష్, శరత్, శ్రీనివాస్, రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

శ్వేతార్కుడిని దర్శించుకున్న రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు



కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రాన్ని రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు ధీరజ్ సింగ్ శుక్రవారం రాత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఆయనకు ఒకే ప్రాంగణంలో ఉన్న 29 దేవతామూర్తుల వివరాలు, పూజాల విధానం గురించి ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు అయినవోలు సాయికృష్ణ శర్మ వివరించారు. స్వామివారి చిత్రపటంతో పాటు శేష వస్త్రాలను ధీరజ్‌సింగ్‌కు అందించి సత్కరించి, ఆశీర్వచనం అందజేశారు.

కడియం కావ్య గెలుపునకు కృషి



కాజీపేట రూరల్: సమావేశంలో నాయకులు



కాజీపేట: ఎమ్మెల్యేకు లేఖ అందిస్తున్న నాయకులు

కాజీపేట రూరల్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించుకుంటామని ఫిషర్ మెన్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ, పార్లమెంట్ ఇన్‌చార్జ్ పిట్టల రాజు తెలిపారు. కాజీపేట బాపూజీనగర్‌లో శ్రీముఖి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో దువ్వ వీరవెంకటరాజు అధ్యక్షతన ఫిషర్‌మెన్ కాంగ్రెస్ సమావేశం శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ దువ్వ రేవతి రాజు, నాయకులు ఇప్ప శ్రీకాంత్, దువ్వ యాదగిరి, పెసర రవికిషోర్, దువ్వ వీరేష్‌కుమార్, గుర్రం అమర్‌నాథ్, క్రాంతి, భరత్, నీలం భానుచందర్, ఇప్ప రాకేష్, కేశబోయిన రాము, గందసిరి రవికుమార్, హరికృష్ణ, తోట రమేష్ పాల్గొన్నారు.

కావ్యకు మద్దతుగా మాదిగల లేఖ

కాజీపేట: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యకు లోక్‌సభ ఎన్నికల్లో మద్దతు ఇస్తున్నట్లు కాజీపేట పట్టణ అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిలువేరు విజయభాస్కర్ తెలిపారు. ఈ మేరకు సంఘం నాయకులతో కలిసి డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి మద్దతు లేఖను శుక్రవారం అందజేశారు. కావ్య గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గోల్కొండ రాంబాబు, రేణుక, మాలతి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

గోవిందరాజుల ఆలయ హుండీ లెక్కింపు



కానుకలు లెక్కిస్తున్న అధికారులు, స్థానికులు

వరంగల్ చౌరస్తా: వరంగల్‌లోని గోవిందరాజుల గుట్ట దేవస్థానం హుండీ లెక్కింపును శుక్రవారం చేపట్టారు. ఇటీవల గోవిందరాజుల స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు కానుకలు సమర్పించారు. ఆలయ ఈఓ రత్నాకర్ రెడ్డి, కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, పాలకవర్గ సభ్యులు, అర్చకుల సమక్షంలో లెక్కించారు. మొత్తంగా రూ.1,10,444 ఆదాయం వచ్చిందని పాలకవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ పెద్దలు చింతాకుల సునీల్ కుమార్, రాజకృష్ణ, ప్రధాన అర్చకుడు వరయోగుల శ్రీనివాస్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని మహిళ దుర్మరణం



మాజీ (ఫైల్)

కాశిబుగ్గ: పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు గుర్తు తెలియని రైలు ఢీకొని మహిళ దుర్మరణం చెందిన ఘటన నెక్కొండ రైల్వే యార్డులో గురువారం రాత్రి జరిగింది. జీఆర్పీ సీఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలం టేకులతండాకు చెందిన భూక్య మాజీ (59)కి ఓ కుమారుడు, కూతురు ఉన్నారు. హైదరాబాద్‌లో ఉన్న కూతురు లక్ష్మి దగ్గరికి వెళ్లేందుకు నెక్కొండ రైల్వే స్టేషన్ యార్డులో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. డిప్యూటీ ఎస్ఎస్ ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ రాజు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించి మృతురాలి కోడలు శ్రీదేవికి అప్పగించినట్లు సీఐ వివరించారు.

పదేళ్లుగా పార్టీని కాపాడుకుంటున్నాం..



ఆందోళన చేస్తున్న కార్యకర్తలు

హసన్‌పర్తి: అధికారం లేకున్నా పదేళ్ల పాటు పార్టీని కాపాడుకుంటూ వస్తున్న తమను పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. హసన్‌పర్తి మండల బూత్ కమిటీ సన్నాహక సమావేశాన్ని కేఎల్ఎన్ గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించారు. పార్టీలో చేరికలు, కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యం ఇవ్వడంపై కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజుపై ప్రశ్నల వర్షం కురిపించారు. అనంతరం, ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న వారికే మొదటి ప్రాధాన్యత ఇస్తామని భరోసా ఇచ్చారు. దాంతో కార్యకర్తలు శాంతించారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శరత్

వరంగల్: కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదెల్ల శరత్ డిమాండ్ చేశారు. వరంగల్ దేశాయిపేటలోని సీకేఎం కళాశాలలో జిల్లా కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేయూ పరిధిలోని డిగ్రీ 2, 4, 6వ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 6నుంచి 16వరకు నిర్వహించడానికి అధికారులు షెడ్యూల్ విడుదల చేశారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్నందున విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని చెప్పారు. అధిక ఉష్ణోగ్రతలు కారణంగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో అన్ని సెమిస్టర్ పరీక్షలు జూన్ రెండో వారానికి వాయిదా వేసినట్లు గుర్తుచేశారు. సమావేశంలో నాయకులు సాగర్, రమేష్, శివ, కుమార్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



మడికొండ: 46, 64వ డివిజన్ మడికొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈమేరకు వారికి కండువాలు కప్పి పార్టీలోకి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు శుక్రవారం ఆహ్వానించారు. కాజీపేట మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘుచందర్, బైరి లింగమూర్తి, వస్కుల శంకర్, కుర్ల మోహన్, వస్కుల నాగరాజు, పల్లపు అర్జున్, రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేదారికి బీజేపీ ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలి



పద్మకు వినతిపత్రం అందిస్తున్న ఎల్ఐసీ ఏజెంట్లు

కాజీపేట: ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో పోటీ చేసే అవకాశాన్ని మేకల కేదారి యాదవ్‌కు కల్పించాలని ఎల్ఐసీ బీమా ఏజెంట్ల సమాఖ్య సభ్యులు కోరారు. ఈమేరకు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాజీపేట మండలం సోమిడి గ్రామానికి చెందిన కేదారి.. సుమారు 35 ఏళ్లుగా బీమా సమాఖ్య ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న నేపథ్యంలో టికెట్ ఖరారు చేస్తే ఆయా జిల్లాలోని ఏజెంట్ల సహకారంతో గెలుపునకు కృషి చేస్తామని సభ్యులు పేర్కొన్నారు. రావు పద్మతో పాటు నగర మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావును బీమా సమాఖ్య ప్రతినిధులు శుక్రవారం కలిసి వినతి పత్రాలు అందించారు. సంఘం అధ్యక్షుడు ఆర్.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కుసుమ సత్యనారాయణ, కోశాధికారి ప్రతాపగిరి రవి, నాయకులు పాల్గొన్నారు.

5నుంచి ఉచిత కరాటే శిక్షణ శిబిరం



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

కాజీపేట రూరల్: వేసవిలో కరాటే ఉచిత శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎస్‌కేఏఐ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ నాయిని సదానందం సూచించారు. ఈమేరకు కాజీపేట జంక్షన్‌లో కరాటే శిక్షణ శిబిరానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను రైల్వే నాయకులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ స్పార్క్స్ కాయ్‌షోటోఖాన్ కరాటే అకడమీ ఇండియా ఆధ్వర్యంలో మే 5నుంచి 31వ తేదీ వరకు ఉచిత కరాటే శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు వివరించారు. వివరాలకు 98496 39227 నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

భార్య కాపురానికి రావడం లేదని వ్యక్తి ఆత్మహత్య

ఖిలా వరంగల్: భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపం చెందిన ఓ వ్యక్తి.. అద్దె ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వరంగల్ రంగశాయిపేటలో శుక్రవారం జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన మునీ శ్రీను, నిర్మల దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు వంశీ(29) ఓ యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కొంతకాలంగా వరంగల్ రంగశాయిపేటలో ఇంటిని ఇద్దెకు తీసుకొని ఓ బిర్యాని సెంటర్‌లో వంట మనిషిగా పనిచేస్తున్నాడు. ఇటీవల దంపతుల మధ్య మనస్పర్థలు రావడంతో వంశీ భార్య భాగ్య పుట్టింటికి వెళ్లింది. దాంతో మనస్తాపానికి గురైన వంశీ.. ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మిల్స్‌కాలనీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని ఎంజీఎం ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుడి తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తెలిపారు.

ఓటింగ్ శాతం పెంచేందుకు ఫొటో ఎగ్జిబిషన్



ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్, నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధీ

కాజీపేట అర్బన్: తక్కువ ఓటింగ్ శాతం నమోదవుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. నిట్‌లోని ఆడిటోరియంలో శుక్రవారం కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంభించి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఫొటో ఎగ్జిబిషన్‌తో అవగాహన కల్పించాలన్నారు. ఓటరును చైతన్య పర్చేందుకు ఫొటో ఎగ్జిబిషన్ తోడ్పడుతుందని నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధీ తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పోలీస్ అబ్జర్వర్ నవీన్ సైనీ, సీబీసీ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, డీపీఆర్ఓ భానుప్రసాద్, జిల్లా అధికారులు రాజేశ్‌కుమార్, రజిత, తదితరులు పాల్గొన్నారు. ఫొటో ఎగ్జిబిషన్‌లో భాగంగా కలెక్టర్, నిట్ డైరెక్టర్లు సెల్ఫీ పాయింట్ వద్ద సందడి చేశారు.

ప్రకటన

అందరికీ తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు అయిన వెంకటేష్ సంజీవరావు సూర, తండ్రి: సంజీవరావు లింగయ్య సూర, వయస్సు: 47 సంలు, నివాసం: చంద్రాపూర్, మహారాష్ట్ర గారి ఆదేశానుసారం ఈ ప్రకటన జారీ చేయడమైనది.

నా రిజిస్టర్ డాక్యుమెంట్ నెం. 3416/2011, తేదీ: 08-06-2011 గల పూర్తి హక్కుదారునిగా ఉన్నటువంటి సర్వే నెం.110, విస్తీర్ణం 200.00 చదరపు గజములు మారుతి కాలనీ, గోపాల్‌పూర్ గ్రామం, హనుమకొండ మండలం & జిల్లా ... SBI Branch, IFSC Code: SBIN0007167, Waddepally Branch, హనుమకొండ ... [illegible]

షెడ్యూల్: ప్లాట్ నెం.32, సర్వే నెం.110 లో 200.00 చ.గజాల Place, మారుతి కాలనీ, గోపాల్‌పూర్ గ్రామం, హనుమకొండ (నగరం & జిల్లా), GWMC వరంగల్ పరిధిలో, క్రింది సరిహద్దులతో ఉంది. హద్దులు: తూర్పు: 25ఫీట్ల రోడ్, పడమర: ప్లాటు నెం.47, ఉత్తరం: ప్లాటు నెం.31, దక్షిణం: ప్లాటు నెం.33. తేదీ: 04-05-2024, హనుమకొండ.

సం/- వి. శ్రీనివాస్ రెడ్డి
అడ్వకేట్, ఇ.నెం.7-1-324, ... కాలనీ రోడ్, హనుమకొండ. సెల్: 7674093249.

పేదలకు అత్యాధునిక వైద్య సేవలందిస్తాం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఖిలా వరంగల్ / కాశిబుగ్గ: సంరక్ష సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ద్వారా పేదలకు మరిన్ని అత్యాధునిక వైద్య సేవలందిస్తామని డాక్టర్ అజిత్ మహ్మద్, డాక్టర్ పోల నటరాజ్ అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఖిలా వరంగల్ పడమర కోట జంక్షన్‌లో సంరక్ష ఆస్పత్రి వైస్ చైర్మన్ కాసర్ల తిరుపతిరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ దిడ్డి శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వేల్పుగొండ సువర్ణ, బైరబోయిన ఉమ, బైరబోయిన దామోదర్, ఠాకూర్, గణేష్ సింగ్, భవాని, గూడూరు దయాకర్, సారంగపాణి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



హన్మకొండ చౌరస్తా: బీఆర్ఎస్ పార్టీ వరంగల్ లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హనుమకొండ 8వ డివిజన్‌లోని ఏనుగులగడ్డ, గుడిబండల్ ప్రాంతాల్లో కరపత్రాలు పంచుతూ ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పులి విక్రమ్, పానుగంటి శ్రీధర్, చింతాకుల ప్రభాకర్, బోయిని విజయ్, పల్లెమేన రమేష్, దేవులపల్లి ప్రదీప్, ఎర్రోజు భాస్కర్, రుద్రోజు సంపత్ పాల్గొన్నారు.